క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని 54వ డివిజన్ జనార్దనరెడ్డి కాలనీలో దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో భూమి విరాళంగా ఇచ్చిన నరసాపురం ప్రసాద్, రమాదేవి, దంపతులు, సుధాకర్, వెంకటరత్నం, రామ్మోహన్, వెంకటరమణ, నరసింహారెడ్డి, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనమివ్వాలి



మాట్లాడుతున్న అన్నపూర్ణమ్మ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ డిమాండ్ చేశారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్చాలన్నారు. నాణ్యమైన యూనిఫాం, సెల్‌ఫోన్లు అందించాలన్నారు. జనాభాకు అనుగుణంగా వర్కర్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈనెల 7వ తేదీన ఆశా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల వద్ద ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మధుసూదన, లక్ష్మి, మేరి, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన భరతనాట్య ప్రదర్శన

నెల్లూరు(బృందావనం): విజయదశమిని పురస్కరించుకుని వేదాయపాళెం త్యాగరాజనగర్ త్యాగరాజస్వామి మందిరంలో గురువారం రాత్రి ప్రదర్శితమైన విజయ నృత్యాంజలి భరతనాట్యం ప్రదర్శన అలరించింది. శ్రీనారాయణ తీర్థ తరంగిణికి చెందిన ప్రముఖ నృత్య దర్శకురాలు గురు విదుషి చిత్ర అరవింద్ ఆధ్వర్యంలో 15 మంది కళాకారిణులు నాట్య ప్రదర్శన ఇచ్చారు.

ఎస్ఈని కలిసిన నేతలు



నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ రాఘవేంద్రంను శుక్రవారం విద్యుత్ భవన్‌లో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ముస్లిం, మైనార్టీ అసోసియేషన్ నాయకులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో అల్తాఫ్, నవాబ్‌జానీ, సయ్యద్ రఫీ, ఖాదర్‌బాషా, నవాజ్‌ఖాన్, జహీర్ అహ్మద్, జక్రియా,లతీఫ్, షరీఫ్, ముజీబ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని 33/11 కేవీ ఇరుకాళమ్మ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ శాంతినగర్ విద్యుత్ ఫీడర్‌లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నెల్లూరు టౌన్ ఈఈ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని శాంతినగర్, ఏసీబీ కార్యాలయం, బట్వాడిపాళెం పరిసర ప్రాంతాల్లో ఉదయం 7:30 నుంచి 10:30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తారని, వినియోగదారులకు సహకరించాలని ఈఈ కోరారు.

మద్దతు ధర కల్పించాలని వినతి

నెల్లూరు(పొగతోట): ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పుట్టి రూ.20,187కు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయకులు రాజగోపాల్, మూలి వెంగయ్య, లక్కు ప్రసాద్, జనార్దన్ కోరారు. శుక్రవారం నెల్లూరులో సివిల్ సప్లయ్స్ సంస్థ డీఎం అర్జున్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ జిల్లాలో 80 శాతం మంది రైతులు తక్కువ ధరలకు ధాన్యం విక్రయించారన్నారు. రూ.200 కోట్లకుపైగా నష్టపోయారన్నారు. ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోతాలను అందుబాటులో ఉంచాలన్నారు.

బాధ్యులపై చర్యలకు డిమాండ్

నెల్లూరు(టౌన్): నెల్లూరు మెడికల్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని గీతాంజలి మృతిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెన్ను నరేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బాధిత తల్లిదండ్రుల ఆరోపణల ఆధారంగా విచారణ జరపాలన్నారు. నెల్లూరు నగరంలో ఇలాంటి ఘటనలు ఎన్నో జరుగుతున్నా జిల్లా అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. జిల్లాలో హాస్టళ్లలో వసతులు, సౌకర్యాలపై తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సింహపురిలో వేడుకగా విజయదశమి



కామిశెట్టి మహాలక్ష్మి ఆలయంలో విజయలక్ష్మి అలంకారం



శ్రీకృష్ణధర్మరాజ స్వామి దేవస్థానంలో రాజరాజేశ్వరి అలంకారం



క్రాంతినగర్ శివకేశవుల దేవస్థానంలో..



కన్యకాపరమేశ్వరి నగరోత్సవం

- ఆనందోత్సాహాలతో పార్వేట, నగరోత్సవాలు

నెల్లూరు(బృందావనం): నగరంలో శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారంతో ముగిశాయి. పదిరోజులుగా సింహపురిలో వివిధ ప్రాంతాల్లోని అమ్మణ్ణి నిలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పర్వదినాన్ని వేడుకగా జరుపుకొన్నారు. ఆలయాల్లో కొలువైన జగజ్జననిని భక్తులు దర్శించుకున్నారు. శమీ పూజ, పార్వేట, నగరోత్సవాల్లో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

- రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరి అలంకారంలో దర్శనమిచ్చారు. ప్రత్యేక పుష్పాలంకరణ, లలితా కుంకుమార్చన నిర్వహించారు. ఉభయకర్తలుగా ఆల్తూరి గిరీష్‌కుమార్‌రెడ్డి, లత, ఆల్తూరి మహేష్‌కుమార్‌రెడ్డి, రాధిక, నెల్లూరు రవీంద్రరెడ్డి, రాజేశ్వరమ్మ, మల్లికార్జున్‌రెడ్డి, లలిత, రత్నాకర్‌రెడ్డి, ధృతి వ్యవహరించారు.
- సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు ఇరుకళల పరమేశ్వరి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా నాగులాపురం గోపి ఆచారి వ్యవహరించారు. కార్యక్రమాలను ధర్మకర్తల మండలి చైర్మన్ ఒట్టూరు సంపత్ యాదవ్, ఈఓ వి.గిరికృష్ణ, సభ్యులు పర్యవేక్షించారు.
- మూలాపేటలోని శ్రీమత్ ద్రౌపతీదేవి సమేత శ్రీకృష్ణ ధర్మరాజ స్వామి ఆలయంలో పార్వేట ఉత్సవం జరిగింది.
- నవాబుపేట శ్రీమత్ ద్రౌపతీదేవి సమేత శ్రీకృష్ణ ధర్మరాజ స్వామి ఆలయంలో విజయదశమి సందర్భంగా అమ్మవారు రాజరాజేశ్వరీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా ఓలేటి విష్ణు, కల్యాణి దంపతులు వ్యవహరించారు.
- స్టోన్‌హౌస్‌పేట వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శమీ పూజ, మూలవర్లకు పూలంగిసేవ, రాత్రి నగరోత్సవం పులివాహనంపై వైభవంగా నిర్వహించారు. వసంతోత్సవం, సాయంత్రం దర్బారు అలంకారం చేశారు. అమ్మవారు మల్లెపూల అలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కొనగళ్ల సత్యనారాయణ, మాగులూరి విష్ణు నిఖిల్, సరాబు కాంతారావు తదితరులు వ్యవహరించారు.
- మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో శమీ పూజ, ఉత్సవం, పూలంగిసేవ విశేషంగా భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉభయకర్తలుగా టి.సుబ్బారెడ్డి, బి.మధుసూదన్‌రెడ్డి, ఎన్.శ్రీనివాసులు దంపతులు వ్యవహరించారు.
- సీఏఎం హైస్కూల్ రోడ్డులోని ఉమామహేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా నన్నం చంద్రయ్య దంపతులు వ్యవహరించారు.
- కోదండరామపురం మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు రాజరాజేశ్వరి అలంకారంలో దర్శనమిచ్చారు. నగరోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా రెంటాల ప్రవీణ్, పి.వెంకటసుబ్బారావు, డాక్టర్ మనోజ్ కార్తీక్‌కుమార్ యాదవ్ దంపతులు వ్యవహరించారు.
- బాలాజీనగర్ సీతారామస్వామి మందిరంలో అభిషేకాలు, పూజలు శమీ పూజ, పార్వేట ఉత్సవాలను విశేషంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా కంభంపాటి బలరామ సుబ్రహ్మణ్యం, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.
- నవాబుపేట భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు భ్రమరాంబికాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా దివి శివకుమార్, విమల దంపతులు వ్యవహరించారు.
- నవాబుపేట కామిశెట్టి మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు విజయలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా డాక్టర్ వేమిరెడ్డి ఇందిర వ్యవహరించారు.
- నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని వెంకటేశ్వరపురంలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో విజయదశమి సందర్భంగా గురువారం విశేష పుష్పాలంకరణ చేశారు. సాయంత్రం స్వామి పూలంగిసేవ నిర్వహించారు. శుక్రవారం చక్రస్నానం, శమీ పూజలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, కిశోర్‌బాబు, నరసింహారావు, దాసరి సుధాకర్, చైతన్య దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయిభరద్వాజ, కమిటీ చైర్మన్ నాగిరెడ్డి, సభ్యులు పర్యవేక్షించారు.



ప్రత్యేకాలంకరణలో స్వామి



మూలాపేటలో పూజలు



ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో రాజరాజేశ్వరి అలంకారం



కన్యకాపరమేశ్వరి ఆలయంలో మల్లెపూల అలంకారం



మూలస్థానేశ్వరాలయంలో ఉత్సవం

నిబంధనల మేరకే నిర్మాణాలు

నెల్లూరు(బారకాసు): నగరంలో భవన నిర్మాణాలను నిబంధనల మేరకే చేపట్టాలని కమిషనర్ వైఓ నందన్ తెలిపారు. 41వ డివిజన్ మనుమసిద్ధి నగర్ ప్రాంతంలో శుక్రవారం కమిషనర్ నందన్ అధికారులతో కలిసి పర్యటించారు. సివిల్ వర్క్స్, కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. స్థానికంగా నిర్మిస్తున్న నూతన భవనాలకు సంబంధించిన పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులను చూశారు. భవనాలకు సంబంధించిన అసెస్మెంట్ డిమాండ్లతో భవనాల కొలతలను చెక్ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 34వ డివిజన్ కొండాయపాళెం గేట్ కూడలి సమీపంలోని అంబేడ్కర్ భవన్ ప్రాంగణాన్ని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ హజరతయ్యతో కలిసి కమిషనర్ పరిశీలించారు. సభలు, సమావేశాలు, శుభకార్యాలు జరుపుకోవడానికి ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులను తనిఖీ చేశారు. ప్రాంగణంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలపై ప్రణాళికలను రూపొందించాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుతాం

- కమిషనర్ వైఓ నందన్

నెల్లూరు(బారకాసు): నెల్లూరును ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు తమ వంతు కృషి చేయాలని కమిషనర్ వైఓ నందన్ పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర ముగింపు కార్యక్రమాన్ని ఎన్ఎంసీ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు కార్పొరేషన్ పరిధిలో ఒకసారి వాడి పడేసే (సింగిల్ యూజ్) ప్లాస్టిక్ ఆధారిత వస్తువులను పూర్తిగా నిషేధించినట్లు తెలియజేశారు. పారిశుద్ధ్య కార్మికులకు జ్ఞాపికలు అందజేసి, శాలువాలతో ఘన సన్మానం చేశారు. దసరా సందర్భంగా అన్ని విభాగాల సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేశారు. మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన వార్డు సచివాలయ కార్యదర్శులను సన్మానించారు. ఎస్ఈ రామ్మోహన్‌రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి, టీపీఆర్వో వాసుబాబు, ఈఈ రహంతు జానీ తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన కమిషనర్ తదితరులు

- స్థానిక చిల్డ్రన్స్ పార్కు రోడ్డులో ఉన్న పంపు హౌస్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్యాలయంతో పాటు వేస్టు కంపోస్ట్ విభాగాన్ని కమిషనర్ ప్రారంభించారు.

వృద్ధులను ఆదరించడం అందరి బాధ్యత

నెల్లూరు(అర్బన్): వృద్ధులను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి అన్నారు. శుక్రవారం నగరంలోని బీవీనగర్‌లో ఉన్న మదర్ థెరిసా వృద్ధుల ఆశ్రమంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. వాణి మాట్లాడుతూ తల్లిదండ్రులను, కుటుంబంలోని ఇతర వయో వృద్ధులను నిర్లక్ష్యం చేయడం హేయమైన చర్య అన్నారు. ఆధార్, రేషన్ కార్డులు లేని వారు తమకు తెలిపితే వాటిని అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కావలి ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి విక్రమసింహ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శివసమ్రత, ఆశ్రమ సిస్టర్ మోహిని, పారా లీగల్ వలంటీర్ పెంచల నరసయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి వాణి

- మై భారత్ నెల్లూరు, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ)ల ఆధ్వర్యంలో శుక్రవారం బుజబుజనెల్లూరులోని వృద్ధుల ఆశ్రమంలో దుప్పట్లు, పండ్లు, మందులు పంపిణీ చేశారు. మైభారత్ యువజన అధికారి ఎ.మహేంద్రరెడ్డి, రసూల్, శాఖవరపు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర జట్టుకు ఎంపిక



జీవన దీక్షిత్

నెల్లూరు(స్టోన్‌హౌస్ పేట): ఇటీవల చిత్తూరులో జరిగిన బాస్కెట్‌బాల్ సబ్ జూనియర్ పోటీల్లో ప్రతిభ చూపిన నెల్లూరు జిల్లా జట్టు క్రీడాకారుడు కాకాణి జీవన దీక్షిత్ జాతీయ జట్టుకు ఎంపికయ్యారని నెల్లూరు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి గాదం వాసు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 4 నుంచి 10వ తేదీ వరకు డెహ్రాడూన్‌లో జరిగే 50వ సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొంటాడన్నారు. దీక్షిత్ ఎంపిక కావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రైస్‌మిల్లులో అగ్నిప్రమాదం



మంటల్ని ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

నెల్లూరు సిటీ: రూరల్ మండలంలోని చిన్నచెరుకూరు గ్రామంలో ఓ రైస్‌మిల్లులో శుక్రవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. చిన్నచెరుకూరులో వినోద్‌రెడ్డికి చెందిన జీఆర్ పూజిత రైస్‌మిల్లులోని బాయిలర్‌లో హఠాత్తుగా మంటలు వ్యాపించాయి. పొట్టు కారణంగా మంటలు పెరిగాయి. రూ.50 వేల విలువైన పరికరాలు కాలిపోయినట్లు యజమాని చెప్పారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని పూర్తి స్థాయిలో మంటలను అదుపు చేశారు.

హాస్టళ్లపై చర్యలు తీసుకోవాలి

నెల్లూరు(టౌన్): విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు నరహరి శుక్రవారం ఒక ప్రకటనలో కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీ నియమించి తనిఖీలు చేయాలన్నారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళి



మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసిన ఎస్పీ అజిత



నివాళులర్పిస్తున్న అరుణమ్మ

నెల్లూరు(క్రైమ్): జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అజిత వేజెండ్ల మాట్లాడుతూ మహాత్ముడు చూపిన పోరాటమార్గం ప్రపంచానికే ఆదర్శమన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు జి.శ్రీనివాసరావు, చంద్రమోహన్, ఆర్ఐలు అంకమరావు, రాజారావు, పోల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

- నెల్లూరు(పొగతోట): జెడ్పీ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. సీఈఓ మోహన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.
- నెల్లూరు(బారకాసు): ట్రంకురోడ్డులోని గాంధీ విగ్రహానికి కమిషనర్ వైఓ నందన్ పూలమాల వేశారు. ఈఈ రహంతు జానీ తదితరులు పాల్గొన్నారు.
- మెప్మా కార్యాలయంలో పీడీ లీలారాణి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీఈఈలు అంకయ్య, సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- నెల్లూరు(బృందావనం): పదారుపల్లి దివ్యాంగుల కాలనీలోని ఆచార్య పీసీరెడ్డి సమాజ మందిరంలో మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని నిర్వహించారు. క్రాంతి మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి వెంకటలక్ష్మి మాట్లాడుతూ భీమిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, ఆదిలక్ష్మి, భీమిరెడ్డి శ్రావణ్‌రెడ్డి, లావణ్య సౌజన్యంతో పేదలకు అన్నదానం, వస్త్ర దానం చేశామన్నారు. మాజీ కార్పొరేటర్ పి.పుల్లారెడ్డి, గోవిందరాజు సుభద్రాదేవి, ఈదూరు గోపినాథ్‌రెడ్డి, దగ్గుపాటి రాధాకృష్ణ, తంబయ్యనాయుడు, శారద, గుమ్మడి రాజగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్‌రాజు ఆధ్వర్యంలో బాలాజీ నగర్ గీతామయి వృద్ధుల ఆశ్రమంలో కార్యక్రమం జరిగింది. అన్నదానం చేశారు. చీదరాల చెన్నయ్య, టి.వెంకటేశ్వర్లు, బాబు, భరత్‌కుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.
- ట్రంకురోడ్డులోని గాంధీజీ విగ్రహానికి అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ ఇంతియాజ్ పూలమాల వేశారు.



పూలమాల వేస్తున్న కమిషనర్ నందన్



ఆచార్య పీసీరెడ్డి సమాజమందిరంలో అన్నదానం

వైభవంగా దసరా వేడుకలు

నెల్లూరు(క్రైమ్): జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం విజయదశమి వేడుకలు వైభవంగా జరిగాయి. పాత, నూతన పోలీసు కార్యాలయం, మోటార్ ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు నిర్వహించారు. ఎస్పీ అజిత పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎస్‌బీ, నెల్లూరు రూరల్, ఏఆర్ డీఎస్పీలు శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, చంద్రమోహన్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్లు డి.వెంకటేశ్వరరావు, బి.శ్రీనివాసరెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఆర్ఐలు అంకమరావు, రాజారావు, పోల్‌రాజు, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆయుధ పూజ చేస్తున్న ఎస్పీ అజిత

- నెల్లూరు(పొగతోట): విజయదశమి సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఈఓ మోహన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

నెల్లూరు వాసికి కువైట్ ప్రభుత్వ అవార్డు

నెల్లూరు(అర్బన్): ఉద్యోగరీత్యా కువైట్‌లో ఇంజినీర్‌గా పనిచేస్తున్న నెల్లూరు హరనాథపురానికి చెందిన గట్ల ప్రియదర్శన్‌రెడ్డికి అక్కడి గవర్నరేట్ అత్యున్నత అవార్డును అందజేసింది. వరల్డ్ క్లీనప్ డేను పురస్కరించుకుని ఎకోవారియర్స్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కువైట్ అహ్మది గవర్నరేట్ గవర్నర్ షేక్ హమ్మది జబీర్ ఆల్ అహ్మద్ అల్‌సబా చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. 250 వారాలు నిరంతరాయంగా బీచ్‌లలో వ్యర్థాలను తొలగిస్తున్న ఎకో వారియర్స్ సంస్థ వ్యవస్థాపకుడు ప్రియదర్శన్ రెడ్డి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.



అవార్డు అందుకున్న ప్రియదర్శన్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో మహాసమాధి మహోత్సవం



సాయిబాబాకు 306 జ్యోతుల దివ్యనక్షత్ర హారతిస్తున్న బాబిసాయి



పాల్గొన్న భక్తులు

నెల్లూరు(బృందావనం): పద్మావతినగర్‌లోని శ్రీసాయిదర్బార్ అద్దాల మందిరంలో 107వ మహాసమాధి (ఆరాధన) మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. విజయదశమి నాడు సాయినాథుడి దివ్య సన్నిధిలో షిర్డీ సంప్రదాయరీతిలో పూజా కార్యక్రమాలు జరిగాయి. బాబా మహాసమాధి చెందిన మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో 306 జ్యోతుల ప్రజ్వలనను బాబిసాయి భక్తిప్రపత్తులతో నిర్వహించారు. రాత్రి సాయిసచ్చరిత్ర పారాయణం, పల్లకి ఉత్సవం నేత్రపర్వంగా జరిగాయి. సాయినాథుడు విశేష పుష్పాలంకరణలో భక్తులను కటాక్షించారు. విద్యుద్దీపాలంకరణలతో మందిరం శోభిల్లింది. ఆయా కార్యక్రమాల ఉభయకర్తలుగా మోదెం మల్లికార్జునరావు, భారతి, వేమూరు కిషోర్ కుమార్, నాగవెంకట అరుణలత, కనిశెట్టి సురేష్ బాబు, సరస్వతి, సన్నపురెడ్డి సుకన్య వ్యవహరించారు. కార్యక్రమంలో మందిరం మేనేజింగ్‌ట్రస్టీ మధుసాయి, గౌరవ సలహాదారులు పాబోలు రామసుబ్బయ్య తదితరులు పర్యవేక్షించారు. ముగింపు సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచి సాయిసచ్చరిత్ర పూర్తి గ్రంథం అఖండ పారాయణం చేపట్టినట్లు మధుసాయి వెల్లడించారు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపాలి

నెల్లూరు రూరల్: నెల్లూరు జిల్లా జర్నలిస్టు క్రికెట్ టీమ్ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆకాంక్షించారు. అనంతపురంలో ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొననున్న నేపథ్యంలో నెల్లూరు జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ సభ్యులు శుక్రవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. టీమ్‌కు గ్లౌజ్‌లను అందజేశారు. అసోసియేషన్‌కు చెందిన జీటీ మౌంట్‌బాటన్, నరేష్, నంద కిశోర్, కార్యదర్శి సునీల్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వివిధ కమిటీల్లో జిల్లా నేతలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాకు చెందిన నేతలను వివిధ హోదాల్లో నియమించారు. స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఈసీ) మెంబర్లుగా కొండ్రెడ్డి రంగారెడ్డి (నెల్లూరు రూరల్ నియోజకవర్గం), కూనం సుధాకర్‌రెడ్డి (ఆత్మకూరు నియోజకవర్గం)ను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులను జారీ చేసింది.

రామలింగాపురం అండర్ బ్రిడ్జి ప్రారంభం

నెల్లూరు సిటీ: రామలింగాపురం బ్రిడ్జిని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో పుట్టంరెడ్డి సహర్ష రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 50 రోజుల్లో సీసీ రోడ్డు, కల్వర్టు, ఫుట్‌పాత్ నిర్మాణాలను రూ.1.17 కోట్లతో చేసినట్లు తెలిపారు. కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీ మేయర్ భానుశ్రీ, కార్పొరేటర్ మారంరెడ్డి జ్యోతి ప్రియ పాల్గొన్నారు.



బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు